

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శనివారం | 31 మే 2025


# ఆయన రూటే.. 'స్పెషల్' బ్రాంచ్



3 లో...

- పోలీస్ బాస్ పేరుతో జీడిపప్పు దందా
- నెల మాముళ్ళకు స్టేషన్లపై ఒత్తిడి
- ఆయన పేరు చెబితేనే హడలెత్తుతున్న పోలీసులు
- ఇసుక, రేషన్, గ్రానైట్ మాముళ్ళ వసూళ్లలో సామ్రాట్
- నెలనెలా కొందరు సిబ్బంది ఫోన్‌పే ద్వారా చెల్లింపులు
- దొంగలతోనూ ఎస్‌బి బాస్ దోస్తీ
- ఆయనతో పని చేస్తున్న గోడ కింద 'పిల్లి' హవా
- జరిగేది ఒకటి.. పోలీస్ బాస్‌కు చెప్పేది మరొకటి
- క్షేత్రస్థాయిలో చెంచాలు చెప్పిందే ఆయనకు వేదం
- కూటమి ప్రభుత్వంలోనూ వైసీపీ ప్రభుత్వంలో చెలామణి చేసిన వారిదే హవా
- జిల్లాలో తీవ్ర విమర్శలకు తావిస్తున్న ఎస్‌బి అధికారి వ్యవహారం

ఆయన ప్రభుత్వ పోలీసు ఉన్నతాధికారి చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని చుట్టంగా మార్చుకున్నాడు. ప్రతినిత్యం పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఆయన అక్రమార్కులతో చేతులు కలిపాడు. తనకున్న ప్రత్యేక అధికారాలతో పోలీస్ శాఖను తన గుప్పెట్లోకి తీసుకొని అవినీతి సామ్రాజ్యాన్ని నెలకొల్పి అవినీతి సామ్రాట్‌గా మారాడు. ఆయన పేరు చెబితే సిఐ స్థాయి అధికారి వరకు హడలెత్తిపోతున్నారు. ఇంతకు ఈ అధికారి ఎవరు? ఆయన కథ ఏమిటి ఆయన సాగిస్తున్న అక్రమ సామ్రాజ్యం ఏమిటనే ఆసక్తికర విషయాలు పరిశీలిస్తే...



# వసతిగృహాల్లో మరమ్మతులు పూర్తి చేయాలి

- పాఠశాలలు ప్రారంభానికి సిద్ధం చేయాలి
- ఒంగోలు, యర్రగొండపాలెంలో త్వరగా పూర్తి చేయాలి
- పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడొద్దు
- మంత్రి డాక్టర్ స్వామి అధికారులకు ఆదేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్ : పాఠశాలలు ప్రారంభించేనాటికి జిల్లాలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించే నాటికి జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా పెండింగ్ లేకుండా అన్ని వసతి గృహాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. ఒంగోలు, యర్రగొండపాలెంలో నూతన వసతి గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# పర్చూరు ప్రగతికి జడ్పీ నిధులతో బాటలు



- ఎమ్మెల్యే సాంబన్న కృషి
- 19 పనులకు రూ.93.50 లక్షలు మంజూరు
- నిధులు విడుదల చేస్తూ సీఈవో ఉత్తర్వులు
- శ్మశానవాటికలు, గ్రామీణ రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారు. జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వాహణాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో 19 పనులకు రూ.93.50 లక్షలు నిధులు మంజూరు చేశారు. ప్రధానంగా గ్రామాలలో హిందూ ముస్లిం ఎస్సీ స్మశానవాటికలు, గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్లు, స్మశానాల ప్రహరీ నిర్మాణాలు, మంచినీటి వసతికి నిధులు విడుదల చేశారు.

### గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా...

మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో హిందూ స్మశాన వాటిక వారి నిర్మాణానికి రూ.10 లక్షలు, అలాగే మార్టూరులోని బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశాన వాటికకు రూ.10 లక్షలు, యద్దనపూడి గ్రామంలో పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి సైదులు ఇంటి వరకు రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం, యద్దనపూడి మండలంలో గన్నవరంలో రమణాయ కుంట గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, పర్చూరు మండలం నాగులపాలెం ముస్లిం స్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి రూ.10 లక్షలు, పర్చూరు మండలం గొల్లపూడి గ్రామంలో ఎస్టీ కాలనీ మంచినీటి వసతికి రూ.3 లక్షలు,

మిగతా 3లో



## జేసిని కలిసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణని శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా ప్రకాశం భవనంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు అభివృద్ధి పనుల గురించి ఇరువురు చర్చించుకున్నారు.



5 లో...

# పొగాకు రైతులను ఆదుకోవాలి

- ఎస్‌టిసికి రూ.300 కోట్లు కేటాయించి రంగంలోకి దించాలి
- లో గ్రేడ్ కొనుగోలు చేస్తేనే రైతులకు గిట్టుబాటు
- గిట్టుబాటు ధర కోసం రైతులు ఐక్యంగా ఉద్యమించాలి
- పొగాకు రైతులు ఉద్యమానికి అండగా నిలుస్తాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పౌర హక్కులపై అవగాహన: తహసీల్దార్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర పరిధిలో ఎస్సీ పాలెంలో పౌర హక్కులపై తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ దళితులపై వివక్ష దళితుల హక్కులను హరించడం వంటి సమస్యలు దళిత సమాజం పైన ప్రభావితం చూపించాయి. పౌర హక్కులు రక్షించుకునేందుకు హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని తహసిల్దార్ తెలిపారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. కుల, మత, వర్ణ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో సోదర సోదరి భావంతో ఉండాలన్నారు. ప్రజలం దరూ ఐక్యతతో శాంతి యుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండా లని, విద్యతోనే విలువలు పెరుగు తాయి కాబట్టి పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు. పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయకుండ వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పాలెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నగదు పొదుపుపై అవగాహన సదస్సు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నగదు పొదుపుపై కిశోరీ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు మోదుకూరు సెక్టార్ సూపర్వైజర్ నగ రాజకుమారి తెలిపారు. శుక్రవారం మోదుకూరు అంగన్వాడి కేంద్రంలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో నగరాజుకుమారి మాట్లాడుతూ కిశోరీ బాలికలు నగదును పొదుపు చేసుకునే విధంగా ఉండాలన్నారు. అవసరమైన పనులకు నగదును వాడుకోవాలన్నారు. అనవసరమైన పనులకు నగదును వాడుకొనకుండా పొదుపు చేసుకోవాలన్నారు. పొదుపు చేయడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చునన్నారు. కార్యక్రమంలో కిశోరీ బాలికలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆర్థికంగా ఎదగాలి: సూపర్వైజర్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కిశోరీ బాలికలు నగదును పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శుక్రవారం వేమూరు మండలం చావలి అంగన్వాడీ కేంద్రంలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. అమృతవాణి మాట్లాడుతూ బాలికలు నగదును దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగదును పొదుపు చేయటం వలన భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవనం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కిశోరీ బాలికలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల పరిధిలో పింఛన్ల పంపిణీ

**- ఎంపిడిఓ వెంకటరమణ**



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు ఒకరోజు ముందుగా ఇవ్వటం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో మే 31వ తేదీన ఉదయం ఏడు గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారని ఆమె పేర్కొన్నారు. భట్టిప్రోలు మండల పరిధిలో ని 15 గ్రామపంచాయతీలకు సంబంధించి 8334 మందికి గాను రూ 3 కోట్ల 62 లక్షల 91 వేల 500 లు పంపిణీ జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఉదయం నుండి ఇంటి వద్దనే అధికారులకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ పేర్కొన్నారు. స్పౌజ్ కేటగిరీ కింద మరికొందరికి పింఛన్లు త్వరలో అందను న్నట్లు ఆమె పేర్కొన్నారు.

## బధిరుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి లోని చైతన్య మహిళామండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరములుగా కేంద్రప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధం ప్రవేశానికి అడ్మిషన్లు జరుగుచున్నవని పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం తెలిపారు. 4 నుండి 18 సం౹౹ల వయస్సు లోపు వినికిడి లోపం, మాటలు రాని వారు, బుద్ధిమాంద్యత్వం గల వారికి ఒకటి నుండి పదవ తరగతి వరకు ఉచిత విద్య, ఉచిత హాస్టల్ వసతి కల్పించబడునన్నారు. విద్యతోపాటు వృత్తి విద్యా కోర్సులలోనూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం వారైన ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశ దరఖాస్తులను అద్దంకి సింగరకొండ రహదారిలోని తమ పాఠశాల నందు కానీ లేదా 8978923919, 9290083319, 96766 99034 ఫోన్ నంబర్లును సంప్రదించి వివరాలు పొందవచ్చునని పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకునే దిశగా అంగన్వాడి కార్యకర్తలు పనిచేయాలని ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని గన్నవరపు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎస్ సి కమ్యూనిటీ హాల్ లో కొల్లూరు, అనంతవరం సెక్టార్ల కార్యకర్తల సమావేశం సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల టాయిలెట్స్, విద్యుత్తు, బిల్డింగ్ మరమ్మత్తుల గురించి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. పోషణ వాటికి కింద మంజూరైన నిధుల రసీదులను వెంటనే అందజేయాలన్నారు. రేషన్ షాపులు ద్వారా అందించే బియ్యం, కందిపప్పు, పామాయిల్ ప్యాకెట్లను ఒకటవ తేదీన రేషన్ డీలర్ల వద్ద వేలిముద్ర వేసి సరుకులను తీసుకోవాలన్నారు. ఎసిడిపిఓ విజయ రాణి మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రికార్డులను త్వరితగతిన పూర్తి చేసి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కార్యకర్తలు విధులలో అలసత్వం వహించరాదన్నారు. లబ్ధిదారులకు సకాలంలో పోషక పదార్థాలను అందజేయాలన్నారు. కిశోరీ వికాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. బిపిసి యోగా లక్ష్మి యాప్ నిర్వహణపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఏసీడీపీఓ విజయరాణి, సూపర్వైజర్ విజయలక్ష్మి ,బిపిసి యోగాలక్ష్మి, అంగన్వాడీ లు పాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధి చూపారు.. వేతనాలు మరిచారు






పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు 2025 సంవత్సరంలో మండలంలో ఏప్రిల్, మే 2 నెలలు పనులు మొదలుపెట్టి చేస్తున్నప్పటికీ మే నెలలో మొదటి వారం మాత్రమే చేసిన పనులకు వేతనాలు బ్యాంకులలో జమ అయ్యాయని అప్పటి నుండి ఇప్పటివరకు సుమారు 60 రోజులు పైగా పనులు చేసిన కూలీలకు రోజువారి వేతనాలు బ్యాంకులలో జమ కాలేదని పనిచేస్తున్న కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు గ్రామాలలో ఉపాధి పనులు లేనప్పుడు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలస వెళ్లకుండా తమ గ్రామంలోని పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన పనులను గుర్తించి కల్పిస్తుంది. దీనిలో భాగంగా పిట్టలవానిపాలెం మండలంలో ఉపాధి హామీ పనులు మొదలుపెట్టి రెండు నెలలు అయినా వేతనాలు ఇంతవరకు బ్యాంకులో జమ కాలేదన్నారు. ఏ రోజుకు ఆరోజు కూలిపని చేసి కుటుంబం పోషించుకునే పరిస్థితి ఉన్న అనేక కుటుంబాల వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు.



## గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు తూనుగుంట్ల వినతిపత్రం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించినట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని కలిసి భట్టిప్రోలు గ్రామానికి చెందిన పలు సమస్యలు,పలు విషయాల పరిష్కారం గురించి శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయములో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. సదరు సమస్యల పరిష్కారానికి కలెక్టరు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకొన నున్నట్లు సాయిబాబా పేర్కొన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో డొక్కు శ్రీనివాసరావు,గార్యాల అచ్చయ్య,గార్యాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## వివాహ వేడుకలో అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ వెంకచ్చమ్మ గుడి నందు రావి నారాయణరెడ్డి, రమాదేవిల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు పావని, సుబ్బారెడ్డిలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ సౌజన్య ఫంక్షన్ హాల్ నందు అనకరి సైమన్ విక్టర్, వి.కె.విజయ రాణిల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు శ్యాముల్ క్లైమెంట్, హాసితలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిద్దలూరులో అగ్ని ప్రమాదం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలోని మెయిన్ బజార్లో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు వ్యాపించాయి సమయంలో ఇంట్లో వాళ్ళు ఎవరు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో ఉన్న సామాను మంటలకు కాలిపోయాయి. ఇంట్లో వాళ్ళు తిరుపతికి వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వెళ్లారని స్థానికులు తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకుని వచ్చారు. మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా మంటలను ఆర్పారు.

# ఆయన రూటే 'స్పెషల్' బ్రాంచ్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రత, శాంతి నెలకొల్పడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. అనునిత్యం సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకొని పోలీస్ శాఖను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత స్పెషల్ బ్రాంచ్‌దే. అలాంటి శాఖలో పని చేస్తున్న ఓ అధికారి పేరు వింటేనే పోలీస్ శాఖలోని కిందిస్థాయి కానిస్టేబుల్ నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి వరకు హడలెత్తిపోతున్నారు. ఆయన విన్యాసాలు చేష్టలను నారాయణ.. నారాయణ.. అంటూ పోలీసులు పరుగులు తీస్తున్న వైనం జిల్లాలో చోటుచేసుకుంది. ఆ ఉన్నతాధికారి పేరు చెబితేనే పోలీస్ శాఖలో అలజడి మొదలవుతుంది. రక్షణను గాలికి వదిలేసే.. భక్షణే ధ్యేయంగా అతను వ్యవహరిస్తున్న తీరు పోలీస్ శాఖతో పాటు ప్రభుత్వానికి మచ్చగా తీసుకొస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఇసుక వాహనం కదలాలన్నా.. గ్రానైట్ బండి సరిహద్దు దాటాలన్న ఈ అధికారి చేయి తడవందే చక్రం ముందుకు కదలని పరిస్థితి నెలకొనడం బాపట్ల జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. అసాంఘిక కార్యకలాపాలకును కట్టడి చేయాల్సిన ఆ అధికారే దొంగలతో చేయి కలపడం, అతని వికృతచేష్టల తీరుపై జిల్లాలో జోరుగా ప్రచారం నడుస్తుంది. రేషన్ మాఫియా సాగడానికి ఈ అధికారి అండదండలు సంపూర్ణంగా నిలుస్తున్న తీరుకు సాక్షిభూతంగా నిలుస్తోంది.

**పోలీస్ శాఖ వెన్నులో వణుకు**

పోలీస్ బాస్‌కు ముక్కు, కన్ను, చెవిగా వ్యవహరించాల్సిన అధికారి బాధ్యత మరిచి మామూళ్ల మత్తుకు అలవాటు పడ్డాడు. ఆ అధికారి జిల్లా పోలీస్ బాస్‌కు అన్నీ తానే నడిపిస్తున్న అధికారి కిందిస్థాయి పోలీస్ శాఖలో ఓ హిట్లర్‌గా మారాడు. తాను చెప్పిన మాట వింటే ఒక రకంగా ఆయనకు ఎదురు తిరిగితే మరో రకంగా శిక్షలు వేస్తున్నాడు. క్షేత్రస్థాయిలో జరిగేది ఒకటైతే బాస్‌కు రిపోర్ట్ ఇచ్చేది మరొకటి. దీంతో పోలీస్ శాఖలో నారాయణ శకం నడుస్తుందని విమర్శలొస్తున్నాయి. ఎస్‌బి బాస్ మాట వింటే రిపోర్టులన్నీ సక్రమంగా వెళ్తాయి లేకుంటే అడ్డదిడ్డంగా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టిస్తూ పోలీస్ అధికారులను సైతం భయభ్రాంతులను గురి చేస్తున్నాడు. ఆయన చేష్టలకు బెంబేలెత్తిన కొందరు పోలీసు అధికారులు జీ హుజూర్ అంటూ ఆయన చెప్పిందే వేదంగా నడుస్తున్నారు. మొత్తానికి పోలీస్ శాఖలో నారాయణ జపం తప్పడంలేదనే చర్చ సాగుతుంది.

**దొంగలతో చెట్టాపట్టాల్**

అక్రమాలను వెలికితీయాల్సిన అధికారి దొంగలతో చేతులు కలిపి ఇసుక, గ్రానైట్, రేషన్ అక్రమార్కుల అక్రమాలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో పలు ప్రాంతాలలో తాను నమ్మిన బంటులతో అక్రమ వ్యవహారంలో అక్రమార్కులకు అండదండగా నిలుస్తున్నాడనే ఆరోపణలున్నాయి. పలు కీలక దొంగతనాల్లో ఉన్న వ్యక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్నారనేది సమాచారం. ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటగకాగిన సిబ్బందికి తన ఆశీస్సులుండటంతో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి సైతం అగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో ఓ రేషన్ మాఫియా నేత వాహనాలు సరిహద్దు దాటేందుకు సహకరిస్తూ అతనితో ఫోన్‌పేలో లావాదేవీలు నిర్వహించడం గమనార్హం. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పలు పథకాలను అమలు చేస్తుంటే వాటి అమలు తీరును పైఅధికారులకు వెల్లడించాల్సిన అధికారి తన చేతివాటం ప్రదర్శిస్తూ అక్రమార్కులకు ఆసరాగా నిలుస్తున్నాడనే విమర్శలున్నాయి.

**మచ్చుకు కొన్ని...**

– ఒక ఉన్నతాధికారికి చెందిన అత్యంత సన్నిహితుడు ఫంక్షన్ సందర్భంగా వేటపాలెంలోని కొందరు వ్యాపారుల నుంచి పోలీస్ బాస్ పేరు చెప్పి రెండు క్వింటాళ్ల జీడిపప్పు తీసుకెళ్లారని ఆరోపణలున్నాయి.

– రేపల్లె ప్రాంతంలోనే కొందరు జూదరులకు పేకాట గారడి ఏర్పాటు చేసుకునేందుకు అద్దంకి నియోజకవర్గం లోని ఓ మండల పోలీస్ అధికారికి తమ సిబ్బందితో మామూళ్ల ఆశ చూయించడం అసాంఘిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారనేది వాస్తవం.

– ఇటీవల మార్టూరు ప్రాంతంలో నిర్వహించిన భారీ వేడుకల్లో కొందరు స్టూవర్టుపురానికి చెందిన దొంగలు అత్యంత ఖరీదైన చరవాణిని చోరీ చేయగా కొందరు పోలీసులు వెంటాడి దొంగలను పట్టుకున్నారని ఈ అధికారి తమ శాఖ వారిపై గంతులు వేయడం ఆయనకు దొంగలకు ఉన్న సన్నిహితాన్ని వెలుగు చూపుతోంది.

– జిల్లా నుంచి అక్రమంగా సరిహద్దులు దాటుతున్న గ్రానైట్ రవాణాలో తన సిబ్బందిలోని వసూలు రాజాల ద్వారా ప్రతిరోజు బెదిరింపులకు పాల్పడుతూ, జులుం ప్రదర్శిస్తూ చేతివాటం చూపుతూ భారీ ఎత్తున మామూళ్లు మూటగట్టడం కనీవిని రీతిన సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.







ఒంగోలులోని హైదరి క్లబ్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ నామినేని కిరణ్, మురళి, పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరావులు.

## పర్చూరు ప్రగతికి జడ్పీ నిధులతో బాటలు

**మొదటి పేజీ తరువాయి** పర్చూరు మండలం ఉప్పుటూరులో హెూమియోపతి వైద్యశాల బిల్డింగ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామంలో బాపినీడు కుంట గ్రావెల్ రోడ్డుకు రూ.4 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా తిమిడ్తపాడు గ్రావెల్ రోడ్డుకు రూ.3.50 లక్షలు, పూసపాడులోని ఆర్అండ్‌బి రోడ్డు నుంచి స్వర్ణ కెనాల్ గ్రావెల్ రోడ్డుకు రూ.3 లక్షలు, చిన్నగంజాం మండలం చింతగుంపల హిందూ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, చింతగుంపల ఎస్సీ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, కడవకుదురు ఒంగోలు చీరాల డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, కారంచేడు ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు, కారంచేడు కుంట డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేశారు.

**అరాచక పాలన నుంచి అభివృద్ధి పరుగులు**

వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రతినిత్యం ప్రజల కోసం అభివృద్ధి దిశగా పనిచేస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో తనకున్న పరిచయం, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి నిధులు భారీగా తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి చేసి నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్, ట్రైనర్లపై దృష్టి సారించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ ఏపీ సచివాలయంలోని సి.ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశమై యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, పీఎం సూర్య ఘర్ అమలు, వివిధ ప్రభుత్వ పథకాల సేవల పట్ల ప్రజా స్పందనలు వంటి అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 2.20 కోట్ల మంది ప్రజలను యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని, జూన్, 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో లక్ష ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, ఆధ్యాత్మిక కేంద్రాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగాంధ్ర పోటీలు నిర్వహించాలన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం అనంతరం కూడా యోగాను ప్రతీ ఒక్కరూ కొనసాగించేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం యోగాంధ్ర -2025 క్యాంపెయిన్ విజయవంతం చేయడంతో పాటు యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే యోగపై ర్యాలీలు, కాంపిటీషన్స్ నిర్వహిస్తూ యోగ పై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, హౌసింగ్, డిఆర్డిఎ, మెప్మా పిడీలు శ్రీనివాస ప్రసాద్, నారాయణ, శ్రీహరి, విద్యుత్ శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర రావు, సెట్నల్ సిఈఓ శ్రీమన్నారాయణ, డిఎస్ డిఓ రాజేశ్వరి, డివ్యాంగుల శాఖ ఏడి అర్చన తదితరులు పాల్గొన్నారు. అంతకముందు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, సంబంధిత అధికారులతో సమావేశమై జిల్లలో జరుగుచున్న యోగాంధ్ర – 2025 క్యాంపెయిన్, పీఎం సూర్య ఘర్ లక్ష్యాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.



## మంత్రులను కలిసిన టిడిపి నాయకులు రామారావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి టిడిపి యువ నాయకులు బేతపూడి రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాలు, కార్యకర్తల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారంలో ఆరు రోజులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని మంత్రులు తెలిపినట్లు చెప్పారు. కార్యకర్తలు, నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ డాక్టర్ లక్ష్మీ పర్యటిస్తున్నారని తెలిపారు.

## వీరాయపాలెంలో చోరీ

దర్శి, మేజర్‌న్యూస్: తూర్పువీరాయపాలెంలో చైన్ స్నాచింగ్ ముఠా హల్‌చల్ చేసింది. గురువారం అర్ధరాత్రి గ్రామంలోకి ప్రవేశించిన చైన్ స్నాచింగ్ ముఠా రెండు చోట్ల దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామంలోని ఇద్దరు మహిళల మెడలో బంగారు గొలుసులను ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి గాడ నిద్రలో ఉన్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి తమ భార్యల మెడలో చైన్ లు లాక్కెళ్లారని మహిళల కుటుంబ సభ్యులు మధుమంచి ఏడుకొండలు, ముప్పరాజు నాగేశ్వరరావు లు తెలిపారు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించామని, చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు పారిపోయారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్. ఐ యం. మురళీ సంఘటన స్థలని పరిశీలించారు. ఇరువురు మహిళా లకు చెందిన రెండు చైన్ లు దొంగతనం చేసారని, సుమారు నాలుగున్నర సవర్ల ఉంటాయ్యని తెలిపారు. బాధితులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీ తెలిపారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ మాసమును చైల్డ్ డ్రైవ్ మాసంగా ఎన్ సి పీసీఆర్ సూచనల మేరకు నిర్వహి ంచుకోవడం జరుగుతుందని తెలిపారు, 2009వ సంవత్సరంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ విద్యాభ్యాసం చేయాలని పార్లమెంటులో సవరణ చేయడం జరిగిందని 2016 సంవత్సరంలో చైల్డ్ లేబర్ రెగ్యులరైజేషన్ , ప్రొహిబిషన్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని దీని ప్రకారంగా 14 సంవత్సరాలలోపు పిల్లలు కార్మికులు గా పని చేయ కూడదని తెలిపారు. 2002 సంవత్సరం నుండి జిల్లాలో డిటిఎఫ్ ఏర్పాటు చేసి



ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తూ చైల్డ్ లేబర్ ను తగ్గించడం జరిగిందని జిల్లాలో గ్రానైట్ క్వారీలు, ఇసుక రీచ్ లు, ఫ్యాక్టరీలు, హేచరీస్, జీడిపప్పు, చేపలు, రొయ్యలు ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద, హోటల్లు, షాపులు, రిసార్ట్ లలో తనిఖీ చేయాలని అక్కడ పనిచేసే 14 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పనిలో పెట్టిన వ్యక్తుల యొక్క వివరాలు తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఆ పిల్లలను రియాబిటేషన్ సెంటర్ లకు తీసుకువచ్చి వారికి రక్షణ కల్పిస్తూ, పాఠశాలలో చేర్పించాలని అధికారులకు, డిటిఎఫ్ సభ్యులకు సూచించారు. బాల కార్మికుల చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీల ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు. వివరాలు తెలిపిన వారి సమాచారమును గోప్యంగా ఉంచుతామని అన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లను జిల్లా అధికారుల గ్రూపులో ఉంచాలని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల డి. టి. ఎఫ్ సభ్యులకు తెలియజేసి బాల కార్మికులను సంరక్షించే అవకాశం ఉంటుందని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, పిల్లల సంరక్షణాధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్ సేవలు ఎనలేనివి

దర్శి, మేజర్‌న్యూస్: వాలంటీర్ సేవలు ఎనలేనివి వారి త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కడపలో మహానాడు కార్యక్రమంలో వాలంటీర్లుగా పనిచేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు. మీకోసం పాదయాత్ర యువగలం పాదయాత్ర పార్టీ ఆవిర్భావం నుంచి



మహానాడులో పనిచేసిన వాలంటీర్ల సేవలో మరువలేను అని ఆయన అన్నారు. మీకోసం ఇవ్వగలం పాదయాత్రలో కార్యకర్తలు వాలంటీర్లుగా పని చేస్తూ నెలల తరబడి ఇంటికి కూడా వెళ్లకుండా పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు వారు చేసిన కూచి మరువలేదని వాలంటీర్లకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో దర్శి మండలానికి చెందిన గుర్రం బాలకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న కల్లూరు సుబ్బు, దొనకొండ మండలం చెందిన శ్రీను మహానాడులో వాలంటీర్లుగా పని చేశారు వాలంటీర్‌లను టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి నారా లోకేష్ అభినందించారు.

## కూటమి నాయకులకు పిలుపు



బాపట్ల, మేజర్‌న్యూస్: పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని తెదేపా జనసేన భాజపా నాయకులకు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. జూన్ 1 ఆదివారం బ్యాంకు సెలవు కారణంగా మే 31 శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జూన్ నెల పెన్షన్ పంపిణీ ఒక్కరోజు ముందే లబ్ధిదారులకు అందించనున్నట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.మే 31 శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రగంతో పాటు కూటమి నాయకులు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలి. ఆ చిత్రాలను పార్టీ కార్యాలయాలకు, సోషల్ మీడియాలో పోస్టు చేయాలని పిలుపునిచ్చారు.

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయంలో జరగనున్న వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి గిరి రాజు నరసింహాబాబు, టీడీపీ నాయకుడు బండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొర్లమడుగు, తుమ్మెదలపాడు సర్పంచ్‌లకు అవార్డులు





దర్శి, మేజర్‌న్యూస్: మండలం కొర్లమడుగు, తుమ్మెదలపాడు సర్పంచ్‌లు జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. టిబి వ్యాధి నివారణలో రాష్ట్రంలో ప్రకాశం జిల్లాకు 72 అవార్డులు గ్రామ పంచాయతీలకు టిబి ముక్తి భారత్ అవార్డులు ప్రకటించారు. కొర్లమడుగు, తుమ్మెదలపాడు గ్రామాలను టిబి వ్యాధి నివారణలో గ్రామపంచాయతీలను ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామ సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి, నల్లదిమ్మె శేషి రెడ్డిలను జిల్లా అధికారులు ప్రశంసించారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదగా కొర్లమడుగు గ్రామ సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి, తుమ్మెదలపాడు సర్పంచ్ నల్లదిమ్మె శేషి రెడ్డి బెస్ట్ సర్పంచ్‌గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అధికారులు సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి, శేషి రెడ్డిను అభినందించారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.హెచ్.పి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోదుగుల

పర్చూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే బోడవాడ గ్రామ వైసీపీ నాయకులు జంగా ఎలీషా బాబు వెడ్స్ రత్నావల్లీ వివాహ వేడుకలో విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ బాపట్ల పార్లమెంట్ సభ్యులు జెడి శీలం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు యువనాయకులు గర్నెపూడి రవిచందు (సన్ని), కట్టా రత్నారాజు, కురాకుల ఇస్సాకు, ద్రోణాదుల సర్పంచ్ వంకాయలపాటి భాగ్య రావు, గేరా మాణిక్య రావు, బండి రాంబాబు, మెరిప్రోలు బెన్హర్, మైలా చిన్న నాగేశ్వరరావు, పాదర్తి ప్రకాష్, మాచవరపు రవి, నూకతోటి శామ్యూల్, గోగుమల్ల కోర్నేలూ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో విన్నకోట



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామంలో కావాటి గాంధీ కుమారుడు వినయ్ వెడ్స్ ప్రియాంక లా రిసెప్షన్ లో జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కారుమూరి అంజనేష్, తిరుమలశెట్టి సాగర్, పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం: తిరువీధుల

బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో రేషన్ డీలర్లకు తిరిగి బాధ్యతలు అప్పగించడం అభినందనీయం అన్నారు రాష్ట్ర తెదేపా నాయకుడు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్. గుంటూరు జిల్లా కాకాని లో శుక్రవారం జరిగిన టిడిపి దళిత నాయకుల సమావేశం గుంటూరు సరిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువీధుల, ఇండ్ల శ్రీను, కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ గత గవర్నమెంట్ లో తుగ్లక్ పాలన వల్ల రేషన్ దుకాణాల వద్ద చౌక బియ్యం పంపిణీ రద్దు చేసి ఎస్సీ ఎస్టీ డీలర్లకు తీరని అన్యాయం చేశారు. ఈ రాష్ట్రం లో 1984 నుండి ఇస్తున్న రేషన్ బియ్యం ను డీలర్ ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్నారని, కానీ గత ప్రభుత్వంలో వారి పార్టీ నాయకులు లబ్ది పొందుటకు డీలర్ వ్యవస్థను బలహీన పరుస్తూ పార్టీ కార్యకర్తలకు రేషన్ వాహనాలు ఇచ్చారని ఇంటి వద్దనే రేషన్ పంపిణీ అంటూ రోడ్డు చివర



వాహనం నిలుపుదల చేసి వినియోగదారులను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. రేషన్ షాప్ ల మీద బతుకుతున్న బడుగు బలహీన వర్గాలు, మైనర్టీలు రోడ్డున పడ్డారని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల డీలర్ లు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వికలాంగులు, వృద్ధులకు వారి ఇంటి వద్ద రేషన్ పంపిణీ చేయనున్నారని. ఈ సందర్భంగా సీఎం కు, మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు తాళ్లూరు, ముండ్లమూరులో గొట్టిపాటి లక్ష్మి పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: తాళ్లూరు, ముండ్లమూరు మండలలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం పర్యటించనున్నారు. 10 గంటలకు తాళ్లూరు మండలంలోని శివరామపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. 10.30 గంటలకు తాళ్లూరు టౌన్‌లో మండల వ్యవసాయ కార్యాలయం నందు రైతులకు సబ్సిడీపై విడుదల అయిన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తారు. 11గంటలకు ముండ్లమూరు టౌన్‌లో రేషన్ షాప్ వద్దే రేషన్ నూతన పంపిణీ విధానాన్ని డాక్టర్ లక్ష్మి ప్రారంభిస్తారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

సూర్య ప్రతినిధి బాపట్ల: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వివిద రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం,సంస్కృతం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జులై 31 వ తేదీ లోపు https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఆగస్టు 2025 లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించనున్నట్లు తెలిపారు.

# పొగాకు రైతులను ఆదుకోవాలి

- ఎస్‌టిసికి రూ.300 కోట్లు కేటాయించి రంగంలోకి దించాలి
- త్రోవగుంట పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పొగాకు రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టిసికి రూ 300 కోట్లు కేటాయించి రంగంలోకి దించి కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధి బృందంతో కలసి ఒంగోలు -2 త్రోవగుంట వేలం కేంద్రాన్ని వారు సందర్శించారు. వేలం నిర్వహణ తీరు, మార్కెట్ లో లభ్యమవుతున్న ధరలు, తదితర అంశాలపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు బోర్డు, ఐటిసి వ్యవహారిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. ఐటీసి కంపెనీ రైతులకు సరైన ధర కల్పించకుండా నియంత్రిస్తున్నట్లు ఆరోపించారు. పొగాకు ధర పతనం అవుతున్నా ఐటిసి షేర్లు ధర పెరగడం ఆంతర్యం ఏమిటని కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. రైతుల పక్షానరైతు ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించినప్పుడు అయిదో పదో పెంచడం, ఆతరువాత ధరలు దిగజార్చడం పట్ల ఆయన అధికారులను కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. గత ఏడాది మంచి ధర లభించడంవల్ల, బ్యాంకులు బారెన్ కు రూ 7.50 లక్షలు రుణాలు ఇవ్వడం, ఈ ఏడు కూడా లాభాలు వస్తాయని భావించిన రైతులు ఎక్కువ విస్తీర్ణం లో సాగుచేసారని, అయినప్పటికీ, వర్షాల కారణంగా సరైన దిగుబడి రాలేదని పలువురు రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. లో గ్రేడ్ అసలు కొనడం లేదని, గ్రేడ్ పొగాకు క్వింటాకు రూ 7500 తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు, ఇదే పరిస్థితి కొనసాగితే బారిన్‌కు రూ 4 లక్షలు నుంచి రూ 5 లక్షలు నష్టం వచ్చే ప్రమాదం ఉందని రైతులు బ్రహ్మారెడ్డి,పోలినేని ఆదినారాయణ తదితరులు ఏకరువు పెట్టారు. ఈ నష్టాలు కంటే క్రాప్ హాలిడే ప్రకటించడం ఉత్తమమని రైతులు ఆవేదన చెందారు. పొగాకు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, గిట్టుబాటు ధర లభించక, 30 శాతం పొగాకును కొనుగోలు కు నిరాకరిస్తూ ఒక వైపు బోర్డు,మరో వైపు ఐటీసి పొగాకు రైతులతో జూదమాడుతున్నాయని ఆరోపించారు. రైతులు దివాలా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పోరాడి సాధించుకున్న టొబాకో బోర్డు ను లేకుండా చేయాలని కంపెనీలు కుట్ర చేస్తున్నట్లు విమర్శించారు. వేలం కేంద్రం సందర్శించినవారిలో సిపి ఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కౌలు రైతుసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు, రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులు జుజ్జూరు జయంతి బాబు, పమిడి వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, కిలారి పెద్దబ్బాయి, బెజవాడ శ్రీనివాస రావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘ జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, ఉపాధ్యక్షులు టి.శ్రీకాంత్, గోగినేని బసవ పున్నయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ముక్తభారత్ అభియాన్ అవార్డు అందుకున్న సర్పంచులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: క్షయవ్యాధిరహిత గ్రామపంచాయితీలుగా ఎంపికైన మండలంలోని కోవిలంపాడు, అరివేముల పంచాయతీ సర్పంచులు ముక్తభారత్ అభియాన్ అవార్డులను అందుకున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.గోపాలకృష్ణ చేతులమీదుగా సర్పంచులు షేక్ ఖాదరబీబుజ్జి, యస్.రాధారుక్మిణమ్మ ప్రకాశరెడ్డి అవార్డులు అందుకున్నారు. ఇటీవల వైద్యాధికారుల బృందం మండలంలో పర్యటించి గ్రామాల్లో క్షయవ్యాధిపై సర్వేనిర్వహించి కోవిలంపాడు, అరివేముల గ్రామాలను క్షయరహిత పంచాయితీలుగా నివేదికలు అందజేయడంతో సర్పంచులకు ముక్తభారత్ అభియాన్ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డులు అందజేసిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సర్పంచులను అభినందించి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. అవార్డు అందుకున్న సర్పంచులను మండలంలో పలువురు ప్రముఖులు, అభిమానులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## 5న గ్రీన్ వాక్



ఒంగోలు, మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న ఒంగోలు లోని మిని స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు గ్రీన్ వాక్(పర్యావరణ నడక) కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని తప్పక ప్రజలందరూ పాల్గొనాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి పిలుపు నిచ్చారు. శుక్రవారం గ్రీన్‌వాక్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలసి ఆహ్వానించి నట్లు వీరభద్రాచారి తెలిపారు. ప్రపంచం కాలుష్యపు కాసారంగా మారిపోతున్న నేపథ్యంలో ప్రజలు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ మాగుంట ప్రజలకు విజ్ఞప్తిచేశారు. 15ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివా రణ కోసం కృషి చేస్తున్న సంస్థ కృషి అభినం దనీ యమన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యతగా భావించాలని పర్యావరణ పరిరక్షణ చైతన్య సదస్సులను జయప్రదంచేయాలని కోరారు.



## నగరంలో పర్యటించిన విద్యుత్ శాఖ ఎస్‌ఇ కట్టా వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఒంగోలు టౌన్‌లో ఆకస్మిక తనిఖీలు, ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ట్రాన్స్ఫార్మర్లు పని తీరు, ట్రాన్స్ఫార్మర్లు దగ్గర తీసుకోవాల్సిన భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేశారు. తరువాత ట్రాన్స్ఫార్మర్లు దగ్గర బిగించిన మీటర్‌ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం పి.ఎం.సూర్య ఘర్ ఈ పథకాన్ని జిల్లా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకొనివెళ్ళాలనే లక్ష్యంతో ఈ పథకం అమలవుతున్న తీరుని, ఈ పథకం ద్వారా పొందే లబ్ధిని ప్రజలకు వివరించి తరువాత కమ్మపాలెంలోని కొంతమంది పి.ఎం.సూర్య ఘర్ పథకం లబ్దిదారులతో కూడా మాట్లాడడం జరిగింది. వారు ఈ పథకం వల్ల తమకు విద్యుత్ బిల్లు చాలా ఆదా అయ్యింది అని అంతేకాకుండా కొంత ఆదాయం కూడా పొందాము అని ఎస్‌ఈకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ పాండు రంగారావు, ఏఈఈ సంతోష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# కడప మహానాడుతో కొత్త వెలుగు

- సభ విజయం కార్యకర్తల శ్రమ ఫలితం
- టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: కడపలో జరిగిన మహానాడు సభ పార్టీకి కొత్త దిక్సూచి చూపిందని, శ్రేణులలో విశ్వాసం నింపిందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడారు కడప మహానాడు చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా మిగిలిపోతుందన్నారు. ఈ విజయం మన కార్యకర్తల అంకిత భావానికి నిదర్శనమన్నారు.రాష్ట్రానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ చూపుతున్న నేతృత్వం పట్ల కార్యకర్తల్లో స్పష్టమైన నమ్మకం ఏర్పడిందన్నారు.కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మహానాడు సభలో పాల్గొన్నారన్నారు. మహానాడు సభను విజయవంతం చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పువ్వాడి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) నొస్సం నాగేంద్ర చారి, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, యారవ ప్రసాద్ రెడ్డి, షేక్ గౌస్ బాషా, పాలపర్తి వెంకటేశ్వర్లు, మెంటా నరసింహారావు, మోబినా మౌలాలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించిన సర్పంచ్, టిడిపి నాయకులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ క్రికెట్ పోటీలను శుక్రవారం గొట్లగట్టుపంచాయతీ వెలుగొండ్రాయునిపల్లెలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు , గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత వారు బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లోఎస్ సి సెల్ నాయకులుకొనంకి సల్మాన్, నాయకులు మువ్వ కాటంరాజు, పరిటాల సుబ్బయ్య, వంకాయలపాటి తిరుపతయ్య,ఆర్గనైజరులు పేరయ్య, రోశయ్య, లక్ష్మయ్య, మనోజ్, నాని పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి: ఆర్డీవో

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గంకు సంబందించిన పొలిటికల్ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారు ఆదేశాల ప్రకారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారు వెంటనే ప్రతి ఒక్కరు ఓటుకుఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారి ఓట్లు తొలిగించడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం ఓటర్ల జాబితా ఎటువంటి తప్పులు లేకుండా సరిచేయ్యటం జరుగుతుందని, 18 సంవత్సరలు నిండిన వారు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు, చనిపోయిన వారి ఓట్లను తొలిగించాలని అధికారులను కోరారు. పోలింగ్ బూతులలో సౌకర్యాలు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై ద్రుష్టి పెట్టాలని కోరారు. సలహాలు సూచనలను పార్టీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, శివప్రసాద్ ఒంగోలు డిప్యూటీ తాసిల్దార్ అశోక్ ఒంగోలు, పొలిటికల్ పార్టీ సభ్యులు వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ ఎలక్షన్ సెల్ రిప్రజెంటీటివ్, టీడీపీ స్వరూప్, కాంగ్రెస్ రసూల్, జనసేన రాయపాటి



అరుణ, బీజేపీ, గుర్రం సత్యం, అధికారులు ఒంగోలు సలోమి, పద్మజ నాయుడు, సాయి, దాసు, మంజు, దేవరాజులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చౌక దుకాణాల వద్ద రేషన్ పంపిణీ



సూర్య ప్రతినిధి బాపట్ల: రేషన్ కార్డుల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి నిత్యవసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీ చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి శుక్రవారం సంయుక్తంగా వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. చౌక దుకాణాల లైసెన్స్ లు సంబంధిత దస్త్రాల పరిశీలన ఈనెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. దుకాణాల వద్దనే సరుకుల పంపిణీ ఉంటుందనే విషయంపై విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. దుకాణాలలోని ఇ-పాస్, వేయింగ్ మిషన్లను తూనికలు కొలతల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. ఈ




సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచన చేశారు. దివ్యాంగులు, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 4.70 లక్షల కుటుం బాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. అందులో వృద్ధులు, దివ్యాంగులైన లబ్ధిదారులు 67,800 మంది ఉన్నారన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సరు కులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుం చి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్ర మాన్ని చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ఎలాం టి ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షణ తో చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో సిఐటియు సంఘ ఆవిర్భావం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు మండలకార్యదర్శి బి. అగస్టీన్ మాట్లాడుతూ. 1970 మే. 30,31 తేదీ ల లో కలకత్తా మహాసభ లో ఏర్పడిందని, అప్పటి నుండి ఉద్యోగ,కార్మిక సమస్యలపై నిరంతరం అనేక రాజీలేని పోరాటాలు చేసిన చరిత్ర సిఐటియు కి ఉందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించు కున్న చట్టాలకు నేడు కేంద్ర ప్రభుత్వం వల్ల ప్రమాదం ఏర్పడిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెస్తున్నదని, ఈ లేబర్ కోడ్ లకు నిరసనగా జులై 9 న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె లో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వేమూరి విజయరాజు, వేమూరి యోహాను. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలిలో కాగిత నాగేశ్వరరావు మరణించారు. పేరలి నరసయ్య మరియు తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకారంతో గ్రామస్తులు కాగిత విజయరాజు, గెరా ఏసుబాబు, కాగిత ఆనందరావు ,మద్దిబోయిన చిట్టిబాబు, షేక్ జానీ బాష, మేకల విక్టర్, డానియల్ తదితర పెద్దల చేతుల మీదుగా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందజేశారు. డాక్టర్ బాలకృష్ణ మూర్తి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అర్హులైన ప్రతి కౌలు రైతుకు కార్డులు ఇవ్వాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు కార్డులను ఇవ్వాలని తాసిల్దార్ టీ భాగ్యలక్ష్మి శుక్రవారం తాసిల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పంట సాగు హక్కు పత్రం జారీ చేయు శిక్షణ కార్యక్రమంలో ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి స్థానిక వ్యవసాయ అధికారి రాజశ్రీ అధ్యక్షత వహించారు. కౌలు సాగు హక్కు పత్రాలు ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములకు ఇవ్వరాదని పట్టా భూములు, ఎండోమెంటు భూములు సాగు చేస్తున్న రైతులకు ఇవ్వవచ్చని, చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించి కౌలు రైతులను గుర్తించి వారికి కార్డు అందజేయాలని తెలియజేశారు. కౌలు రైతు సిసిఆర్సి కార్డు పొందిన తరవాత దాని వ్యాలిడిటీ కేవలం 11 నెలలు మాత్రమే ఉంటుందని, అలాగే భూమి పైన ఎటువంటి హక్కు ఉండదని కేవలం వారు వేసుకున్న పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటారని తెలియజేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు కలిగించే అన్ని రకాల సంక్షేమాన్ని కౌలు రైతులకు కూడా కల్పించడానికి పంట సాగు హక్కు చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని, కావున భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు, కౌలుదారుని అగ్రిమెంటు, అతని ఆధార్ కార్డు ఫోన్ నెంబరు, ఫోటో పాస్‌బుక్‌తో స్థానిక వీఆర్వోను లేదా వ్యవసాయ సిబ్బందిని కలిసినట్లయితే కౌలు హక్కు కార్డు పొందవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ శిరీష, వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ గ్రామదేవత ఉత్సవాలు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరి వారి పల్లె గ్రామంలోని పోలేరమ్మ అమ్మవారి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ దేవస్థానం లో గ్రామపంచాయితీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభ జన వెంకటరెడ్డి, గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్స వాల సందర్భంగా దేవస్థానం ఆవ రణ పూలమాలలు,పచ్చని పందిర్లతో అలంకరి ంచారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం నిర్వహించి తదుపరి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి అలంకరణచేసి పుష్పాభిషేకం నవగ్రహ మండపారాధన హోమపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసినట్లు దేవస్థానం కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు తెలిపారు. అదేవి ధంగా రెండవరోజు శని వారం ఉదయం పోలేరమ్మ తల్లికి 101 బిందెలతో అభిషేకం అనంతరం హో మపూజలు కుంకు మార్చన తీర్థప్ర సాదాలు వితరణ చివరిరోజైన మూడవరోజు ఆదివారం ఉదయం హోమపూజలు పూర్ణాహుతి మొక్కుబడులు సమర్పణ తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్ర మాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మీనరసాపురం గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య శు క్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం సందర్భంగా వేదికను శోభాయ మానంగా అలంకరించారు. మంత్రోచ్చా రణలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో మలబార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: 2025-2026 సంవత్సరంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి రూ.150 కోట్లు మలబార్ గ్రూప్ కేటాయించింది. 'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా, భారతదేశం, జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70వేల భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయిం చారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించి నప్పటి నుండి, గత 3 ఏళ్లలో 2.5 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందిం చబడ్డాయి. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం, పేదరి కాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్ర మాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించింది. సేవా కార్యక్రమాల సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుంది.



## అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుని కలిసిన ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజుని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా ప్రకాశం జిల్లా వెనుకబాటు తనంపై విస్తృతంగా చర్చించారు. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును త్వరి తగతిన పూర్తిచేయాల్సి అవసరం ఉందని. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని డిప్యూటీ స్పీకర్‌కు వివరిం చారు. సానుకూలంగా స్పందించిన రఘురామకృష్ణరాజు అవసరమైన మేర ప్రకాశం జిల్లా అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, విలువైన సమ యాన్ని కేటాయించిన ఉప సభాపతి రఘురామ కృష్ణరాజుకి డా. ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## టీబి ముక్త పంచాయతీగా మంగళకుంట



తర్లుపాడు, మేజర్‌న్యూస్: టీబి ముక్త పంచాయతీగా తర్లుపాడు మండలంలోని మంగళకుంట పంచాయతీ ఎన్నికయ్యింది. జేసి చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి వీర బ్రహ్మం అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం టీబి వ్యాధి నిర్మూలనలో భాగంగా మంగళకుంట గ్రామం నిర్మూలనలో భాగంగా మంగళకుంట గ్రామం టీబి ముక్తా అవార్డుకు ఎంపిక అయ్యింది.

## జూన్ 1 నుంచి చౌక దుకాణాల్లో రేషన్ పంపిణీ



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని తహసి ల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో తహసిల్దార్ కె.వెంకటేశ్వర్లరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుం దన్నా రు. ప్రజలకు పక్కాగా బియ్యం అందేవిధంగా చర్యలు తీసు కోవాలని రెవెన్యూ అధికారులను తహసిల్దార్ ఆదేశించారు. ఈ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక ఉల్లాసం: ఎంపిపి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: యోగాతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉప శమనం కలుగుతుందని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు. తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో దార హనుమంతరావు ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవుడు మారు తున్న సమాజంలో తీవ్ర ఒత్తిడి మధ్య అనారోగ్యం పాలవుతున్న ప్రస్తుత తరుణంలో, యోగా ద్వారానే మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం లభించేలా యోగ ఉపయోగపడుతుందని, తెలియ జేశారు. ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా పాల్గొ నేలా అవగాహన పరిచి పోటీలు నిర్వహించటం యోగ పట్ల ఆసక్తులను చేయటం యోగ ప్రాముఖ్యతను యోగా వల్ల పొందే మేలును వివ రించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ యోగేంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమే కాకుండా ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని తెలి యజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ పి.సంజీవ రావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచి వాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది. పొదుపు మహి ళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, యోగా శిక్షకురాలు ఎం.తేజస్విని పాల్గొన్నారు.

# బైకులు ఢీకొని లారీ కిందపడిన యువకుడి మృతి





కొమరోలు, మేజర్‌న్యూస్: ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని వెనుకగా వస్తున్న లారీ బైకును ఢీకొట్టడంతో లారీ కిందపడి బైరగాని శ్రీకాంత్(22) అనే యువకుడు మృతి చెందిన సంఘటన కొమరోలు కడప ప్రధాన రహదారిలో ఎర్ర పల్లె గ్రామ సమీపంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మదనపల్లె గ్రామానికి చెందిన బైరగాని పెద్ద తిరుమలయ్య, కొండమ్మల కుమారుడు బైరగాని శ్రీకాంత్(22) తన బావ పెళ్లి పనుల నిమిత్తం కొమరోలుకు వచ్చి తిరిగి గ్రామానికి వెళు తుండగా ఎర్రబల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బూరుగమని పల్లెకు చెందిన నారాయణ బైకు ఎదురుగా ఢీకొట్టడంతో వెనకనే ఉన్న లారీ ఢీకొన్న బండి తిరిగి ఢీకొట్టడంతో శ్రీకాంత్ లారీ టైరీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. లారీ టైర్ కింద పడటంతో శరీర అవయవాలు చిద్రమై రోడ్డుపై పడటంతో వివాహ నిమిత్తము మాధవపల్లె గ్రామానికి చేరిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేర్చ మృతదేహం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎస్సై జయ నాగరాజు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరి ప్రమాదంలో మరో బైక్‌పై ఉన్న నారాయణ అనే వ్యక్తికి కాలు విరగడంతో వెంటనే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని పోస్టార్డం నిమిత్తం గిద్దలూరు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహం నడిరోడ్డుపై పడి ఉండడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరిన ఎస్సై సిబ్బందితో కలిసి ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

## ఎంపి మాగుంటను కలసిన బిజెపి నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం భారతీయ జనతా పార్టీ నేతలు కలిశారు. ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాగుంటను కలిసిన వారిలో బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, దండు శ్రీనివాస్ రావు, బాపట్ల ఇన్‌చార్జ్ కృష్ణారెడ్డి, పేరుకి లక్ష్మీ, తదితరులు ఉన్నారు.

## లక్ష్మీగణపతి పూజల్లో సర్పంచ్ భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని అయ్యలూరివారి పల్లె గ్రామంలోని శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంలో శు క్రవారం అయ్యలూరి వారి పల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు ప్రత్యేక పూజ లు చేశారు. ఈ సంద ర్భంగా అభిషేకం వివిధ పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాలల సంరక్షణ మనందరి బాధ్యత: డిఆర్వో



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు చైల్డ్‌కేర్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించుటకు దరఖాస్తు, సంరక్షణ గృహాలను తనిఖీ అనంతరం రిజిస్ట్రేషన్ అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ డిస్ట్రిక్ట్ లెవెల్ రికమెండింగ్ కమిటీ అనుమతి కొరకు జిల్లా పరివేక్షణ అధికారి నోడల్ ఆఫీసర్ పి.బాలప్రభాకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.ఓబులేశు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా బాలల సంక్షేమ కమిటీ ప్రకాశం జిల్లా చైర్పర్సన్ వేము రామాజినేయులు మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం అనుసరించి రక్షణ, సంరక్షణ విషయంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర శాఖల సమన్వయంతో బాలల రక్షణ నిమిత్తం సిడబ్ల్యుసి కమిటీ ముందు హాజరు పరచిన తదుపరి సంరక్షణ నిమిత్తం సిసిఐఎస్ హోమ్‌కు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని హోమ్స్ సహకారం ఉంటుందని తెలిపారు. తెలియపరిచారు. డిస్ట్రిక్ట్ లెవెల్ రికమండేషన్ కమిటీ సభ్యులు అందరు వారి యొక్క సూచనలు, అభిప్రాయాలు తెలియపరిచారు. ఈ కమిటీ సమావేశంలో రిజిస్టర్, సొసైటీస్, కె. శ్రీనివాసరావు, మహిళా, శిశు, సాధికారత అధికారిణి, జి. హేన సుజన్, అసిస్టెంట్ డైరెక్టర్ వికలాంగుల సంక్షేమం, జి. అర్చన, వి, సుధాకర్ రావు సి.ఐ, డీసీపీవో పి. దినేష్ కుమార్, వారు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయమ్మకి జడ్పిటిసి తిరుపతిరెడ్డి ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇమ్మడిచెరువు గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ అభిమాని జుటికే ఆరోన్ సతీ మణి విజయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈమె మృతదేహాన్ని వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో వెలిగండ్ల మండలం మాజీ సింగిల్ విండోచైర్మన్ పోల్లా సుబ్రహ్మణ్యం, వైసిపి మండలం కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి, యెలిక నారాయణ, ఎర్రిబోయినా నాగూర్, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, గంజి రవీంద్ర రెడ్డి, తాతపూడి నాని ఉన్నారు.

## కౌలు రైతులు సాగు కార్డులు తీసుకోవాలి: తహశీల్దార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భూములు కౌలుకు తీసుకున్న ప్రతిరైతు కౌలుసాగుహక్కు కార్డులు తీసుకునేలా రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది సమన్వయంగా రైతులకు అవగాహన కల్పించాలని మండల తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాల యంలో రెవెన్యూ,వ్యవసాయ అధికారులకు పంటసాగుదారు హక్కుపత్రంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలం లో 1012మంది కౌలురైతులకు సాగుహక్కు పత్రాలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ఉన్నట్లు అందుకు అనుగుణంగా రెవెన్యూ వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, ఎజఓ పావలి శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీరాల ఇరిగేషన్ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జూన్ 5వ తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ సమస్యల పరిష్కారం దృశ్య ఆలోచన చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికపెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్



చీరాలరూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ టీడీపీ క్యాంపు కార్యాల యంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి తమన్న అధికారులకు అర్జీలను పంపారు. కన్సన్ డిపార్ట్మెంట్స్ కు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సందర్భంగా మొత్తం 85 అర్జీలు అందగా అందులో పెన్షన్ 21 అర్జీలు, ఇళ్ల స్థలాలు 49 అర్జీలు, ఇతర సమస్యలు 15 అర్జీలు అందాయని ఏఎంసీ చైర్మన్ కొతవరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, పాండు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మి మండల పర్యటన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఉదయం 9గంటలకు మండలంలోని శివరామపురం గ్రామం లో జరిగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 నిమిషాలకు తాళ్లూరు గ్రామంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో జరిగే రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటలకు వెలుగువారిపాలెం గ్రామంలో నిర్వహించే పోలేరమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో పాల్గొంటారు. మండల పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

సూర్య www.suryaa.com





## ఎంపి మాగుంటను కలసిన బిఎస్ఎన్ఎల్ అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు మాట్లాడారు. మాగుంటను కలిసిన వారిలో బిఎస్ఎన్ఎల్ జీఎం కిషోర్, అల్లూరి శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు ఉన్నారు.

## పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

### 20 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

### రూ 27,77,268ల నగదు చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. 20 మందికి మంజూరు అయిన సుమారు రూ 27,77,268 విలువుగల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఆరోగ్యాంధ్ర కోసం ఎన్నో వైద్య పథకాలును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ కూడా పేదల ఆరోగ్యానికి మరింతగా ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

## సినిమా హాళ్లను పరిశీలించిన నగర పంచాయతీ కమీషనర్



పొదిలి, మేజర్ న్యూస్: పట్టణంలోని రాఘవేంద్ర, హరికృష్ణ సినిమా థియేటర్లను శుక్రవారం నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సినిమా హాళ్లలో టికెట్ ధరలు, తినుబండాల రేట్ల తో పాటు, ఆయా సినిమా హాల్లో పరిశుద్ధ కార్యక్రమాలను వారు స్వయంగా పరిశీలించారు. వినోదానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పరిధిలోని దుకాణాలు, హెూటల్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ లను ఆయన పరిశీలించి ఆయా దుకాణదారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







శుక్రవారం ఉదయం తిరుమలలో వెంకటేశ్వరస్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి

## దేశ రాజకీయాల్లోనే ఒక మైలురాయి కడప మహానాడు

### లోకేష్ మేధో, యువశక్తితో పార్టీ మరో విజయ గాధాని రాయడానికి సిద్ధం

### కార్యకర్తల్లో ఉన్న నూతన ఉత్తేజం ప్రజల్లో కనిపిస్తున్న ఆశాభావం టిడిపి భవిష్యత్తు విజయానికి నాంది

### మహానాడు విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ సాగర్

దర్శి మేజర్‌న్యూస్. దేశ రాజకీయాల్లోనే కడపలో జరిగిన మహానాడు ఒక మైలురాయిలుగా నిలిచిపోతుందని, యువగళం స్ఫూర్తి ప్రదాత మంత్రి నారా లోకేష్ మేధో యువశక్తితో మరో విజయ కాదని రాయడానికి సిద్ధమవుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ దంపతులు అన్నారు. కడపలో జరిగిన మహానాడు ఘనంగా విజయవంతం కావడంతో నూతన ఉత్తేజంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉన్నారని దర్శి టిడిపి ఇంచార్జిగొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో మూడు రోజుల పాటు అట్టహాసంగా జరిగిన మహానాడు విజయవంతం కావడం సంతోషకరమని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ కడప మహానాడు రాష్ట్ర రాజకీయాల్లో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.పార్టీ శ్రేణుల



ఉత్సాహం,నాయకత్వ తేజస్సు, ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చలు ఈ మహానాడును ప్రత్యేకంగా నిలిపాయని పేర్కొన్నారు. మహానాడు వేదికగా తీసుకున్న తీర్మానాలు, విధాన నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండడం గర్వకారణమన్నారు. చంద్రబాబునాయుడు దూరదృష్టితో లోకేష్ యువశక్తితో పార్టీ మరో విజయ గాధను రాయడానికి సిద్ధమవుతోందన్నారు. ప్రతి కార్యకర్తలో ఉన్న నూతన ఉత్సాహం, ప్రజల్లో కనిపిస్తున్న ఆశాభావం తెలుగుదేశం భవిష్యత్ విజయానికి బలాన్ని చేకూరుతుందన్నారు. మహానాడు ద్వారా రైతు సంక్షేమం, యువతకు ఉద్యోగావకాశాలు, మహిళా భద్రత, విద్య, వైద్యం వంటి అంశాల్లో తీసుకున్న తీర్మానాలు రాష్ట్ర ప్రజల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. పునర్నిర్మాణం మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేలా ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలన్నారు. మహానాడు విజయ వంతానికి కృషి చేసిన ఎన్నో వ్యయ ప్రయాసాలతో దర్శి నియోజకవర్గం నుండి మహానాడుకు విచ్చేసిన నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం కుటుంబ సభ్యుల అందరికీ పేరు పేరునా డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సాగర్ దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వేటపాలెం పిహెచ్‌సి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఉద్యోగ విమరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్యఆరోగ్య శాఖలో సుమారు 35 ఏళ్ల పాటు వివిధ హెూదాలలో పనిచేసి వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంటుగా ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న చిరుమామిళ్ల శ్రీనివాసరావును ఉద్యోగ సంఘాల నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శు క్రవారం ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విధులు నిర్వహించి తోటి సిబ్బందికి శ్రీనివాసరావు ఆదర్శంగా నిలిచారని ఉద్యోగ



సంఘాల నాయకులు ఏపీ ఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్, చీరాల తాలూకా అధ్యక్షులు సిహెచ్ శేషుబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వై.స్వాతి కిరణ్, సాయి వైష్ణవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని చిరుమామిళ్ల శ్రీనివాసరావుతో పనిచేసిన అనుభవాలను వారు పంచుకున్నారు.

## టిబి వ్యాధి నిర్మూలనపై దృష్టి సారించాలి: జెసి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్సుస్ హాల్ నందు టి.బి.ఫోరమ్, టి.బి. ముక్తి భారత్ అభినయన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు టి.బి.ముక్తి భారత్ అభియాన్ వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి సంభవం, మరణాల రేటుపై గణనీయమైన ప్రభావాన్ని చూపే లక్ష్యంతో, అన్ని రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్‌ను విస్తరిస్తోంది. టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా, టిబి భారం ఎక్కువగా ఉన్న గ్రామాలపై దృష్టి సారించడానికి ఒక క్రమానుగత విధానాన్ని అవలంభించాలన్నారు. ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ మధుమేహ వ్యాధిగ్రస్తులు, పోషకాహార లోపం ఉన్నవారు, ధూమపానం చేసేవారు, మద్యపానం చేసేవారు, గతంలో టిబి ఉన్నవారు, వారి దగ్గరి పరిచయస్తులపై టిబి స్క్రీనింగ్ దృష్టి పెట్టాలి. గత సంవత్సరం 2023లో ప్రకాశం జిల్లాలో టిబి రహిత పంచాయతీగా గుర్తించిన ఏడు పంచాయితీలకు కాంస్య విగ్రహం 2024 సంవత్సరంలో సిల్వర్ విగ్రహములను ఏడు పంచాయితీలకు సంయుక్త కలెక్టర్ చేతులమీదుగా ఇవ్వటం జరిగినది. మిగిలిన 65 పంచాయితీలకు కాంస్య బహుమతులను ప్రదానం చేయటం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిబి వ్యాధిపై అనుమానము ఉన్న ప్రజలందరూ టి.బి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తద్వారా టి.బి.రహిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ టిబి నిర్మూలించడం అందరి బాధ్యత అని తెలిపారు. టిబి వ్యాధిని నిర్మూలించడంలో పంచాయతీ రాజ్, పిడి-డిఆర్‌డిఏ, పిడి-మెప్మా వంటి అన్ని ఇతర శాఖల అధికారులు సహాయ సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రములో




జిజిహెచ్ ఉపిరితిత్తుల విభాగము అధిపతి డాక్టర్ రంజిత్ బాషా, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఉపిరితిత్తుల విభాగము అధిపతి డాక్టర్ జహంగీర్ సుల్తాన్, గ్రామ సర్పంచులు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే రేషన్ బియ్యం ఇవ్వాలి: సిపిఎం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఎండియులను జూన్ 1 నుంచి నిలిపివేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకో వాలని మండల సిపిఎం పార్టీ నాయ కులు రాయల మాలకొండయ్య డిమాం డ్ చేశారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో 9,260 ఏమ్‌డియు వాహనాల నుంచి కోట్లాదిమంది లబ్దిదారులకు ఇంటికి సరుకులు చేరవేస్తున్నారని, ఈ వాహనాలపై ఆధారపడి ఆపరేటర్లు, అసిస్టెంట్లు 18,520 మంది ఉన్నారని, ఒక్క వాహనం రూ5.75 లక్షలకు బ్యాంకు నుంచి ప్రభుత్వం ఆపరేటర్లకు రుణం ఇచ్చిందని, ప్రతినెల ఆపరేటర్లు 3000 ఇఎంఐ చెల్లిస్తున్నట్టు వార న్నారు. వీరి సేవలతో లబ్దిదారులు రేషన్ డిపోల వద్ద పడికాపులు పడాల్సి న అవసరం లేకుండా ఉందన్నారు. సామాన్య మధ్యత రగతి ప్రజలు ఉపాధి కోల్పో కుండా ఈ వ్యవస్థ బాగా ఉపయో గపడిందని, మండలం లో శు క్రవారం రేషన్ షాపులకు దూరం గా ఉన్న గ్రామాలను సందర్శించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకో వటం జరిగిందన్నారు. రామగోపా లపురం రేషన్ షాప్ కుకమ్మపాడు నుంచి రావా లంటే 6 కిలోమీటర్లు ఉందని రానుపో నూ 40 రూపాయలు చార్జీ కావలసి వస్తుందని ఎల్లావుల కాశయ్య చెప్పారు. రేషన్ డీలర్లు వెళ్లినసమయానికి అందుబాటులో ఉండలేక ఇబ్బంది పడవలసి వస్తుందని వారిదృష్టికి తీసుకురావడం జరిగిందని, మండలంలో ఇలాంటి గ్రామాలు ఇబ్బంది పడే గ్రామాలు చాలా ఉన్నాయని, గుడిపాటి పల్లె రేషన్ షాపుకి లక్ష్మక్కపల్లె, గోపసముద్రం, గణేశుని పల్లి రేషన్ షాప్‌కి కొత్త కండ్రిక, వెదుల్ల చెరువు రేషన్ షాప్‌కి బాల వెంగ నపల్లి, ఇమ్మడి చెరువురేషన్ షాప్‌కి పాపయ్యపల్లి, గన్నవరం రేషన్ షాప్‌కి చెన్నంపల్లి, గండ్లపల్లి, కే.అగ్రహారం రేషన్ షాప్‌కి సూద నగుంట్ల, పద్మాపురం రేషన్ షాప్‌కి బొంతగుం ట్లపల్లి, నరసమాంబ పురం రేషన్ షాప్‌కి పెరుగు పల్లి, ఇలా అనేక గ్రామాలకు ఇబ్బందులు వస్తున్నా యని అలాంటి ఇబ్బందులు తొలగిపోవాలం టే యధావిధిగా వాహనాల ద్వారా రేషన్ అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని రాయల మాలకొండయ్య కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రత్యేక ఆహ్వానం మేరకు రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. పట్టణంలోని కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ లో గల సాయిరాం గ్రాండ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉద్యోగి, సీనియర్ మాజీ సైనికులు అజీమ్ ఖాన్ కుమార్తె ఎంగేజ్మెంట్ ఫంక్షన్ లో పాల్గొని కాబోవు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. వారితో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావులు పాల్గొన్నారు.



## యోగాతో నిత్యం ఆరోగ్యం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: నిత్యం ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలని యోగా ట్రైనర్ ,పేరలి ఆయుష్ శాఖ వైద్యులు సిద్దార్థ అన్నారు. కూటమి ప్రభుత్వం తలపెట్టిన యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కర్లపాలెం పి కె ఆర్ ఎస్టేట్ లో మండల స్థాయిలో సచివాలయ సిబ్బందికి ఇచ్చే యోగా శిక్షణ కార్యక్రమం రెండవ రోజుకు చేరుకొంది. ఈ సంద ర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ శరీరంలో ఎలాంటి రుగ్మత లకు తావులేకుండా యోగా ఉత్సాహంను నింపుతుంద న్నారు. శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది గ్రామాలలోని ప్రజలకు జూన్ 3 నుంచి 18 వరకు యోగా శిక్షణ ఇవ్వా ల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు మాస్టర్ ట్రైనర్లు శైలజ,శ్రీకాంత్,సుబ్ర హ్మణ్యం, పుష్పాలత,దీప్తి ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు పారదర్శకంగా రుణాలు






కర్లపాలెం, మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళల జీవనోపాదులకు పారదర్శకముగా కోరినంత రుణాలు అందుబాటులో వుంటాయని డి.ఆర్. డి.ఎ పి.డి కె. శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళాసంఘాల ద్వారా పేదరిక నిర్మూలనే ప్రధానలక్ష్యముగా సెర్ప్ ఏర్పాటుచేయటము జరిగినదన్నారు. ప్రతికుటుంభానికి మహిళల ద్వారా వినూత్నపద్దతిలో సంవత్సరీక సూక్ష్మ ఋణప్రణాళిక తయారుచేసి వ్యాపార ,పారిశ్రా మిక ,వ్యవసాయ ,సేవా రంగాలతోపాటు ,కుటుంభ అవసరాలకు కూడా అవసారాన్ని బట్టి కోరినంత రుణం బ్యాంకు ,శ్రీనిధి ,వున్నతి ,సి.ఐ.ఎఫ్ ,లద్వారానే కాక ఇతర ప్రభుత్వ శాఖ లనుండి సబ్సిడీ రుణాలు కూడా అనుసందా నము చేయుట జరుగుతుందని మహిళలు తీసుకున్న రుణాలు సకాలములో చెల్లించి సిబిల్ సక్రమముగావుంటే గ్రూప్ రుణముతోపాటు ఉమన్ లెడ్ ఎంటర్ ప్రిసెస్ కింద కొరినంత రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్లు అనుకూలముగా వున్నాయని వివరించారు.డైరీ యూనిట్లను కూడా అభివృద్ది చేసి మహిళా సంఘాలు అధిక ఆదాయము పొందవచ్చునని ,కారు ,ఆటో ,వ్యాపార వ్యాను ,స్కూల్ బస్సులు ,స్టాండప్ ఇండియా ద్వారా పొందే అవకాశము ఉన్నదన్నారు.హైవే ప్రక్కన టీ ,బిర్యానీ ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు ఏర్పాటు చేసుకోవాలని పై ఆదాయ కార్యక్రమాలు వినియోగించుకొని ప్రతిమహిళా లక్షాధికారి కావాలని వివరిచారు .ఈ కార్యక్రమంలో ఇండియన్ బాంకు డి.జి.ఎమ్ గౌరీశంకర్ ,ఎమ్.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు డి.ఆర్. డి.ఎ ,డి.పి.ఎమ్ లు,ఎల్.హెచ్ .రవీంద్రబాబు ,సుబ్బారావు , ఫైనాన్స్ రవి బ్యాంకు మేనేజర్ లు యు.బి .ఐ మానస ,ఇండియన్ బాంకు రత్నజ్యోతి ,సి.జి.జి.బి అంబరసన్ శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి మండలసమాఖ్య ప్రతినిదులు నసీ మా ,శివలీలా ,ఏ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి .సి.సి లు పి.డి సి.సి శ్రీధర్ సి .సి లు శివప్రభ ,రాఘవ అకోంటెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద జూన్ 2న జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. బాపట్ల పట్టణం పోలేరమ్మ గుడి వద్ద ఉన్న బి కే యం యు జిల్లా కార్యాలయంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని అన్నారు. అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపుమేరకు జూన్ 2న జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యా యాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలకు నివాస స్థలాలకు అర్జీ పెట్టుకున్న లబ్దిదారులు, సిపిఐ పార్టీ, బికేఎంయు నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడి బత్తుల అశోక్, ఏడుకొండలు రెడ్డి, కీర్తి వెంకటేష్, పోల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న జరిగే వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం గడిచినప్ప టికీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు.శు క్రవారం చుండూరు మండలం మోదుకూరు గ్రామంలోని యమ్ ఎస్ రెడ్డి జూనియర్ కళాశాల నందు నియోజవర్గం లోని ఐదు మండలాలకు చెందిన మండల అధ్యక్షులతో పాటు వివిధ హోదాలలో ఉన్న ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మేరుగ నాగార్జున మరియు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజ కవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు లు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ అబద్దపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ వేమూరు సమన్వ యకర్త అశోక్ బాబు తో కలిసి పనిచేయాలని రానున్న రోజుల్లో అశోక్ బాబుని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు ఆయనతో కలిసి పనిచేయాలని నాగార్జున కోరారు. ఈ సందర్భంగా జూన్ 4వ తేదీన కొల్లూరు పట్టణంలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జప్రదం చేయాలి ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆ ర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఫ్రాంక్లిన్ హఠాన్మరణం



కంభం, మేజర్ న్యూస్: ఎం.ఆర్.పి.ఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకుడు పులుగుజ్జు ఫ్రాంక్లిన్ శు క్రవారం గుంటూరు వైద్యశాలలో చికిత్స తీసుకుంటూ హఠాత్ మరణం చెందారు. ప్రకాశం జిల్లా జంగంగుంట్ల గ్రామానికి చెందిన ఫ్రాంక్లిన్ అనేక ఉద్యమాల్లో తన పాత్ర పోషించారు. ఎం.ఆర్.పి.ఎస్‌లో చేరకముందు ఆయన సీపీఎం పార్టీ ప్రజా సంఘాల్లో పనిచేశారు. ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమంలో ఆయన రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అనేక పదవులు నిర్వహించారు. ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక ఉద్యమ నాయకులైన మంద కృష్ణ, బ్రహ్మయ్యలతో కలిసి పనిచేశారు. మంద కృష్ణమాదిగ అన్నకు వీరాభిమాని ఫ్రాంక్లిన్. ఈయనకు ఒక భార్య, కుమార్తె, కుమారుడు, తల్లి ఉన్నారు. ఇటీవలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జంగంగుంట్ల గ్రామంలో శ్రీ కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.



## వినియోగదారులకు మంచి సేవలు అందించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పెట్రోల్ బంకుల నిర్వాహకులు,గ్యాస్ యాజమాన్యం, రేషన్ డీలర్లు వినియోగదారులకు బాధ్యతగా సేవ లు అందించాలని మండల తహశీల్దార్ పి.వెం కటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పెట్రోల్ బ్యాంకులు, భారత్ గ్యాస్ కార్యాలయం అదేవిధంగా మండలంలోని గ్రా మాల్లో రేషన్ దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లో రికార్డులు సరుకుల నాణ్యత తూనికలు, కొలతలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా తహశీల్దార్ మాట్లా డుతూ బాధ్యతగా ప్రజలను మోసగించకుండా ఎటువం టి అవకత వకలు లేకుండా సేవలు అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వీఆర్వో ఖాజా రఫీ పలువురు ఉన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: మున్సిపల్ ఛైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: డ్రైనేజ్ కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమా ణాలు పాటించడం ద్వారా ఎక్కువకాలం నిలబడి ప్రజలకు ప్రయోజనకరం చేకూరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శు క్రవారం కనిగిరి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో డ్రైనేజ్ కాలువల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో కనిగిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. డ్రైనేజ్ కాలువలు పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజ్ కాలువల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే వర్షాలు వచ్చి డ్రైనేజ్ కాలువల్లో నీరు నిండిపోయి రోడ్లపై మురికి నీరు పారడం వల్ల సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించ కపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, కాంట్రాక్టర్ మామిడాల భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు అలవాటు చేసుకోండి



పామూరు, మేజర్‌న్యూస్: మండలం మండలంలోని మార్కొండాపురం అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడీఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి పొదుపు ఎంతో అవసరం అన్నారు. ఇది భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి, పెట్టుబడులకూ దోహదం చేస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండకముందే బాలికల పెళ్లిళ్లు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌందర్య, కిషోర్ బాలికలు, మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పింఛన్లు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం ఉదయం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. జూన్ మొదటి తేదీ పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఆదివారం రావటంలో ఒక రోజు ముందుగా శనివారమే పింఛన్లను పంపిణీ చేయనున్నారు. దీనికిగాను ఆయా సచివాలయాల పరిధిలోని సిబ్బంది పంపిణీ చేసే పింఛన్ సొమ్ములు బ్యాంక్ ద్వారా శుక్రవారమే అందాయి. శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది హాజరు కావల్సి ఉంది. అనంతరం పింఛన్ల పంపిణీ చేపట్టనున్నారు. అద్దంకి నియోజకవర్గం లోని ఐదు మండలాలు, పురపాలక సంఘం కలిపి మొత్తం 41,302 మంది లబ్దిదారులకు రూ. 17,58,61,500లు అందించనున్నారు. అద్దంకి గ్రామీణంలో మొత్తం లబ్దిదారులు 6889, పంపిణీ చేసే నగదు రూ. 2,92,13,500లు, పట్టణ పరిధిలో మొత్తం లబ్దిదారులు 3819, పంపిణీ చేసే నగదు రూ. 1,66,41,000లు.

**12 న స్పౌజ్ పింఛన్లు పంపిణీ - ఎంపీడీవో, కమిషనర్...**

రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్లు ఈనెల 12వ తేదీన లబ్దిదారులకు అందించడం జరుగుతుందని ఎంపీడీవో, పురపాలక కమిషనర్ బి. సింగయ్య, డీ రవీంద్ర తెలిపారు. అద్దంకి గ్రామీణంలో 88, పట్టణంలో 30 మంజూరైనట్లు తెలిపారు.

## మూడు ఇళ్లల్లో చోరీ




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం పీవీపురంలో గురువారం అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరీ జరిగింది. ఆరు బయట నిద్రిస్తున్న ఇంట్లో వెనుక నుంచి చొరబడిన దొంగలు బీరువా ధ్వంసం చేసి అందులో ఉన్న 21 తులాల బంగారం, రూ.65 వేల నగదును దోచుకుని వెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకొని డాగ్స్ స్క్వాడ్, క్లూస్ టీంని రంగంలో దింపి వేలిముద్రలు సేకరించారు. ఈ ఘటనపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వీరాయ పాలెంలో చోరీ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వీరాయపాలెంలో చైన్ స్నాచింగ్ ముఠా హల్చల్ చేసింది. గురువారం అర్ధరాత్రి గ్రామంలోకి ప్రవేశించిన చైన్ స్నాచింగ్ ముఠా రెండు చోట్ల దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామంలోని ఇద్దరు మహిళల మెడలో బంగారు గొలుసులను ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి గాడ నిద్రలో ఉన్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి తమ భార్యల మెడలో చైన్‌లు లాక్కెళ్లారని మహిళల కుటుంబ సభ్యులు మధుమంచి ఏడుకొండలు, ముప్పరాజు నాగేశ్వరరావులు తెలిపారు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించామని, చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు పారిపోయారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ యం.మురళీ సంఘటన స్థలని పరిశీలించారు. ఇరువురు మహిళలకు చెందిన రెండు చైన్‌లు దొంగతనం చేశారని, సుమారు నాలుగున్నర సవర్ల ఉంటాయ్యని తెలిపారు. బాధితులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీ తెలిపారు.

# రామనామ స్మరణతో మార్మోగిన వేంపాడు





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేంపాడులో సీతారామ స్వామి దేవాలయం గ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ నామ స్మరణతో మారు మ్రోగింది. మండలములోని వేంపాడు అంబేద్కర్ కాలనీలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. వేంపాడు అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7.06 నిమిషాలకు శిఖర, కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ తమ శిష్య బృందంతో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల, శిఖర, కలశ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వేంపాడు గ్రామంలోని భక్తులతో పాటు, ముండ్లమూరు, పోలవరం, శంకరాపురం, పెద్ద రావిపాడు తమ్మలూరు, నాయుడుపాలెం, రామకృష్ణాపురం, చంద్రగిరి మారెళ్ళ, ఉమామహేశ్వరపురం తదితర గ్రామాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ, ఆలయ పురోహితులు దుర్భకుల నగేష్ శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. ప్రతిష్టా మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.

# పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శుక్రవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పురపాలక సంఘ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ ను పరిశీలించారు, సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా పార్కు ను ప్రారంభం చేయడం గురించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనలను అనుసరించి త్వరలోనే పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. సూర్యలంక రోడ్ లోని ఆనంద్ నగర్ వద్ద డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పరిశీలించారు. అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. సంజయ్ గాంధీ కాలనీ వద్ద ప్రధాన డ్రైనేజీ పై గల ఆక్రమణలను దగ్గరుండి సిబ్బందిచే తొలగింప చేయించారు. ఇంకా మిగిలిన ఆక్రమణలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారి కె.లక్ష్మీ ని ఆదేశించారు. స్థానిక 8 వ వార్డు మల్లికార్జున బృందావనం రోడ్డు నందు గల ప్రధాన డ్రైనేజీ పూడిక పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. బృందావనం రోడ్డు దగ్గర నుండి ఉప్పరపాలెం వద్ద నూతనంగా నిర్మించిన మంచినీటి రిజర్వాయర్ (వాటర్ ట్యాంకు) వరకు త్రవ్వ కాలువ వెంబడి నిర్మించిన రహదారి అన్యాక్రాంతమైన దృష్ట్యా ఆ రహదారి నందు పిచ్చి చెట్లు పెరిగి సగం భాగం కొందరు గృహాలతో ఆక్రమించిన మీదట నిర్మించిన రహదారి అన్యాక్రాంతం కాకుండా సదరు రోడ్డును సర్వే చేయవలసినదిగా పట్టణ ప్రణాళిక విభాగ అధికారి వారికి ఆదేశాలు జారి చేశారు. 13 వ వార్డు రైల్వే ట్రాక్ దగ్గర నుండి మునిసిపల్ కార్యాలయం వద్ద వరకు గల త్రవ్వ కాలువ ప్రధాన డ్రైనేజీ పనులను కూడా పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పూడిక తీత పనులను చేసి పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైనేజీలు కలుపుకొని త్వరితగతిన పూర్తి చేసే విధంగా ఒక ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను, ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.ఎస్ కృష్ణా రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రైతులకు అండగా ఉంటా

**బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పం చాయతీలో రైతుల తరపున ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ రైతులకు అన్యా యం చేస్తున్నాయని అలాంటి వాటిని సహించేది లేదని ఇండో సోలార్ కంపెనీ పేరుతో పచ్చటి పైరు పొలాల్లో ఉన్న కరేడు ప్రాంతాన్ని దుర్మార్గపు కంపెనీలకు అప్పగించటం సమంజసం కాదని అలా జరిగితే రైతుల పక్షాన నిలబడి ఎలాంటి చర్యలకైనా సిద్ధంగా ఉంటానని హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రైతుల తరపున ఆందోళన తీవ్రతరం చేసి ప్రభుత్వం మెడలు వంచే ప్రయత్నం చేస్తా నని రైతులకు అండగా బీసీవై పార్టీ ఉంటుందని ఆయన చెప్పారు. రైతుల కోసం గ్రామ ప్రజల కోసం ప్రాణ త్యాగా నికైనా సిద్ధంగా ఉంటానని, కంపెనీలకు భూములు అప్ప గించిన వారిని హెచ్చరించారు. ముందుగా శ్రీకృష్ణాలయం, శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు, ప్రజలు రామచంద్ర యాదవ్‌కి ఘన స్వాగతం పలికారు. సభాధ్యక్షులుగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సభాధ్యక్షులుగా వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో ఆవుల యానాది, కుంకాల రామసుబ్బారెడ్డి,నాలం సుబ్బారావు, తెడ్డు శ్రీనివాసులు రెడ్డి, సవరం వెంకట్రావు, శేషయ్య, గోవిందు లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వాకా రాజశేఖర్ రెడ్డి, కలిగి శివారెడ్డి, రామాల కృష్ణారెడ్డి, ఆల్బూరి కృష్ణారెడ్డి, సాదం బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు




నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: శుక్రవారం ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై షేక్ రజియా సుల్తాన్ ఈ మధ్య కాలంలో నాగులుప్పల పాడు మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో జరిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసుకు సంబంధించి అమ్మనబ్రోలు గ్రామంలో శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఇరు వర్గాల వారితో సమావేశం నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించి ఇరువర్గాల వారిని బైండోవర్ చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనకు కారకులైన వారికి ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఎస్సై రజియా సుల్తాన్ గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చి, ఏదైనా చిన్న చిన్న గొడవలు పెట్టుకొని, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొను బడును అని, రెండు కంటే ఎక్కువ నేరాల్లో పాల్గొన్న వారి మీద రౌడీషీట్లు ఓపెన్ చేయబడినని ఇందుమూలంగా హెచ్చరించారు. ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో ముద్దాయిలుగా పేర్కొనబడిన ఎ8 వీరగంధం దేవేంద్ర చౌదరి, ఎ11 మార్టూరు కిరణ్ కుమార్ అనువారు ఈ నెల 29వ తేది గురువారం బెయిల్ కొరకు ఒంగోలు కోర్టును ఆశ్రయించగా బెయిల్ పిటిషన్ కొట్టేయడం జరిగింది.

# రాష్ట్రంలో విధ్వంస పాలన నడుస్తోంది: మేరుగ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంస పాలనను ప్రజల తిప్పికొట్టాలని వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున అన్నారు. చీరాల రామకృష్ణపురంలో వైసీపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలివేయటం జరిగిందన్నారు. దాడులు, అరెస్టులతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధ్వంస పాలన చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం చేసిన మోసాలు, అరాచకాలు అన్యాయాలపై, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4వ తారీఖున నియోజకవర్గ కేంద్రాలలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లోకేష్ భజన చేసేందుకే తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌లు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక్క హామీ కూడా అమలు చెయ్యకుండా వెన్నుపోటు పొడిచారని అన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారని నేడు కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ నాయకులపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేదిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సీపీ పిలుపు మేరకు వెన్నుపోటు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జూన్ 4వ తేదీన మండల తహసీల్దారు,జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్, వాసిమల్ల వాసు, ఆసాది అంకాల రెడ్డి, కావూరి రమణారెడ్డి, సాదు రాఘవ, మేరీ బాబు, చిన్ని లీల, బొద్దు సుబ్బారావు, షేక్ కబీర్, పిన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్ల సాంబశివరావు, కోడూరి ప్రసాద్ రెడ్డి, కాసాని రాము, తేళ్ల రాంబాబు, ఎన్.రాజకుమార్, కంప అరుణ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు నిర్మాత రత్నంను కలసిన జహీర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ నాయకుడు హల్చల్ జహీర్ హరిహర వీరమల్లు నిర్మాత ఆర్.రత్నంని కలవడం జరిగింది. 17వ శతాబ్దపు మొఘల్ శకంలో పురాణ ధర్మ యుద్ధాన్ని వర్ణించే రాబోయే చారిత్రక ఇతిహాసం హరిహర వీరమల్లు గురించి మేము స్ఫూర్తిదాయకమైన చర్చ చేశాము. ఎ.ఆర్.రత్నం నిర్మించి సమర్పించిన ఈ ప్రాజెక్ట్, ఐదు సంవత్సరాల పాటు సాగిన ఉద్వేగభరితమైన ప్రయాణం, వివరాలు, ప్రామాణికతపై అపారమైన శ్రద్ధతో రూపొందించబడింది. దాని శక్తివంతమైన కథ, గొప్ప దృశ్యాలు, సాంస్కృతిక లోతుతో, ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్, భారతీయ సినిమాలో ఒక మైలురాయిగా మారడానికి సిద్ధంగా ఉంది.

## ఘనంగా యోగా శిక్షణ తరగతులు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా యోగాంధ్ర శిక్షణా తరగతులు జరుగుచున్నవి. 27వ తేదీన ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నవి. సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షిస్తున్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా మండల ఆయుర్వే ద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకర్, చిలకపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు పిఎంకె ఆత్రేయులు వ్యవహరిస్తున్నారు. యోగా ద్వారా మానసిక ఆరోగ్య సంరక్షణ కలుగునని ఎంపీడీవో సురేష్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పలు యోగ ఆసనాలపై రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ కరుణాకర్, ఆత్రేయులు వివరించారు. ఈ యోగా శిక్షణా తరగతుల్లో ఎంపీడీవో డి.సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎం.రమణమ్మ, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సచివాలయాలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు, భారత్ గ్యాస్ రికార్డులు పరిశీలించిన తహశీల్దార్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండలములోని పెట్రోల్ బంకులను, భారత్ గ్యాస్ ఆఫీస్ రికార్డులను తహసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెట్రోల్ బంకులో డీజిల్, పెట్రోలు నాణ్యతను, క్వాంటిటీని పరిశీలించారు. శ్రీ వైష్ణవి భారత్ గ్యాస్ ఆఫీసులో గ్యాస్ పంపిణీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో కల్తీ జరిగిన అధిక ధరలకు పెట్రోల్ డీజిల్ అమ్మకాలు చేసిన, కొలతలు తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులు వస్తే విచారణ చేసి అలాంటి పెట్రోల్ బంకులపై కఠిన చర్యలు తీసుకొని బంకులను సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు అందజేసే ఉచిత గ్యాస్‌ను లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాలని, గ్యాస్ ప్రభుత్వ ధర కంటే అధికంగా అమ్మకాలు చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుజాత, పెట్రోల్ బంక్ యజమానులు వెంకటరావు బోడపాటి బ్రహ్మేశ్వరరావు, మేనేజర్ బి.హనుమంతరావు పాల్గొన్నారు.

## AP/TG TET, DSC స్పెషల్ — బయాలజి





1. మోచేయి, భుజం, మెడ వంచడానికి, తిప్పడానికి సహాయపడేవి?
   1. కాళ్ళు 2. కీళ్ళు
   3. ఎముకలు 4. కండరాలు
2. మన మెడను తలతో కలిపే కీలు?
   1. బంతిగిన్నె కీలు 2. బొంగరపు కీలు
   3. మడతబందు కీలు 4. జారుడు కీలు
3. కదలని కీళ్ళు మన శరీరంలో ఈ భాగంలో ఉంటాయి?
   1. తలలోని ఎముకల మధ్య
   2. కాలిమడమ, మణికట్టు
   3. వెన్నుముకలో
   4. తొడ ఎముకలలో
4. మానవుడు పుట్టినపుడు ఎన్ని ఎముకలు ఉంటాయి?
   1. 206 2. 300
   3. 639 4. 306
5. మన శరీరంలోని ఎముకల ఆకారాలను చూపే కిరణాలు?
   1. గామా కిరణాలు 2. ఎక్స్ కిరణాలు
   3. ఆల్ఫా కిరణాలు 4. ఫోటానులు
6. యుక్తవయస్సులో మానవునిలో ఎముకల సంఖ్య?
   1. 206 2. 300
   3. 639 4. 650
7. ఛాతి, ఎముకలు, వెన్నెముకను కలిపి ఇలా పిలుస్తారు?
   1. ఉదర పంజరం 2. పార్శ్వ పంజరం
   3. ఉరః పంజరం 4. ఊర్ధ్వ పంజరం
8. వీపు మధ్య భాగంలో పొడవైన ఎముకల నిర్మాణం ఉంటుంది?
   1. వెన్నుపాము 2. ఉదర నాడీదండం
   3. వెన్నుముక 4. పృష్ఠవంశం
9. ఛాతికి ఇరువైపులా ఎన్ని ప్రక్కటెముకలు ఉంటాయి?
   1. 26 2. 14
   3. 30 4. 12
10. అనేక ఎముకలు కలిసి ఏర్పడిన నిర్మాణమే?
   1. పుర్రె 2. వెన్నుముక
   3. కపాలం 4. ముఖము
11. దీని శరీరం ఒక చివర నుండి మరొక చివరికి అనేక వలయాలతో నిర్మించబడినది?
   1. నత్త 2. వానపాము
   3. బొద్దింక 4. పాము
12. జతపరచండి

| జంతువు | కదలటానికి ఉపయోగపడే భాగం |
|---|---|
| 1. పాము | ఎ. ఆరుకాళ్ళు |
| 2. చేప | బి. మొత్తం శరీరం |
| 3. పక్షి | సి. వాజాలు |
| 4. కీటకం | డి. రెక్కలు, కాళ్ళు |

   1. 1-ఎ,2-సి,3-బి,4-డి
   2. 1-బి,2-సి,3-డి,4-ఎ
   3. 1-బి,2-డి,3-సి,4-ఎ
   4. 1-ఎ,2-బి,3-సి,4-డి
13. అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ఏ రోజును ప్రకటించింది?
   1. జూన్ 12 2. జులై 21
   3. జూన్ 21 4. జులై 12
14. క్రింది వానిలో శరీర వీపు భాగంలో గుండ్రటి కర్పరం కలిగిన జీవి?
   1. నత్త 2. పక్షి
   3. బొద్దింక 4. ఎద్దు
15. సరికాని జతను గుర్తించండి?
   1. భుజం - పూర్తిగా తిరుగుతుంది
   2. మోచేయి - ఒకవైపు వంగుతుంది
   3. తల - ఒకవైపు వంగుతుంది
   4. మెడ - పాక్షికంగా తిరుగుతుంది
16. బొద్దింకలో గల కాళ్ళ సంఖ్య?
   1. 6 జతలు 2. 4 జతలు
   3. 2 జతలు 4. 3 జతలు
17. చేపలలోని చలనావయాలు?
   1. వాజాలు 2. పడవ ఆకార శరీరం
   3. తోక 4. పైవన్నీ
18. నీటిలో ఈదగలిగే పక్షులు?
   1. చిలుక, పావురం 2. కాకి, కోకిల
   3. బాతు, హంస 4. గ్రద్ద, పిచ్చుక
19. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతి?
   1. హోమియో 2. యునాని
   3. సిద్ధ 4. యోగా
20. పక్షులలో రెక్కలుగా మార్పు చెందిన నిర్మాణాలు?
   1. ముందుజత కాళ్ళలోని ఎముకలు
   2. వెనుక జత కాళ్ళలోని ఎముకలు
   3. ఉరః పంజరంలోని ఎముకలు 4. పైవన్నీ
21. గ్రైట్ ఆఫ్ యానిమల్స్ రచయిత?
   1. సోక్రటీస్ 2. ప్లేటో
   3. అరిస్టాటిల్ 4. కాంట్
22. క్రింద వానితో సరైన వాక్యము?
   1. కండరాలు జంటగా పనిచేస్తాయి
   2. కదలికకు కండరాలు అవసరం (మానవునితో)
   3. ఎముకను కదిలించడానికి రెండు కండరాలు కలిసి పనిచేయాలి.
   4. పైవన్నీ
23. నడుము, ఎముక, తొడ ఎముక మధ్య ఉండే కీలు?
   1. జారెడు కీలు 2. బొంగరపు కీలు 3. మడత బందు కీలు 4. బంతిగిన్నె కీలు
24. మన శరీరంలో మృదులాస్థి కలిగిన భాగాలు?
   1. చెవితమ్మె 2. శరీరంలోని కీళ్ళు
   3. ముక్కుచివర 4. పైవన్నీ
25. సంకోచించినపుడు కండరం ఎలా మారుతుంది?
   1. పొట్టిగా 2. ధృఢంగా
   3. మందంగా 4. పైవన్నీ

### శరీర కదలికలు



**జవాబులు :**
1)2, 2)2, 3)1, 4)2, 5)2, 6)1, 7)3, 8)3, 9)4, 10)1, 11)2, 12)2, 13)3, 14)1, 15)3, 16)4, 17)4, 18)3, 19)4, 20)1, 21)3, 22)4, 23)4, 24)4, 25)4



D. Sai Sree Reddy
Content Writer
Cell 830944067

## SSC, RRB, PSC Police, Bank Exams — REASONING Mising Numbers

Mising Numbers

Q. Find the missing number?

216 (64, 125)   729 (343, ?)   27 (1, 8)

a. 64   b. 334
c. 501   d. 512

Ans. : d) 512

Explanation : All cube values are increasing order.
$64=4x4x4=4^3$
$125=5x5x5=5^3$
$216=6x6x6=6^3$
Similarly :
$343 = 7x7x7=7^3$
$512=8x8x8=8^3$
$729=9x9x9=9^3$
Similarly :
$1=1x1x1=1^3$
$8=2x2x2=2^3$
$27=3x3x3=3^3$

Q. Find the missing number :

(4, 9) → 16   (1, 4) → 9   (9, 16) → ?

A) 25   B) 3   C) 9   D) 5

Ans. : A) 25

Explanation :
$4=2x2=2^2$
$9=3x3=3^2$
$16=4x4=4^2$
Similarly
$1=1x1=1^2$
$4=2x2=2^2$
$9=3x3=3^2$
Similarly
$9=3x3=3^2$   $16=4x4=4^2$
$25=5x5=5^2$

Q. Finding the missing Number :

Triangle 1: top 4, bottom-left 9, bottom-right 6, centre 38
Triangle 2: top 8, bottom-left 11, bottom-right 9, centre 56
Triangle 3: top 12, bottom-left 11, bottom-right 13, centre ?

A. 78   B. 72
C. 90   D. 108

Ans. : (B) 72

Explanation :Adding the three corner number and multiply with total number. 9+6+4=19. Multiply with 2 =19x2=38. Triangle center Number.
Similarly
11+9+8=28. Multiply with 2
28x2=56. Triangle center number.
Similarly
11+13+12=36. Multiply with 2
36x2=72. Answer.

Q. Find the missing number

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | 7 | 7 | 5 | 6 | 2 |
| 99 | | 94 | | ? | |
| 4 | 3 | 4 | 2 | 1 | 3 |

A) 38   B) 45   C) 50   D) 52

Ans. : (C) 50

Explanation : Each corner values squaring and adding total.
$5^2=5x5=25$,   $7^2=7x7=49$
$3^2$=3<None>x3=9,   $4^2=4x4=16$
Now total is 99.   Similarly
$7^2=7x7=49$,   $5^2=5x5=25$
$2^2=2x2=4$,   $4^2=4x4=16$
Now, total is 94
$6^2=6x6=36$,   $2^2=2x2=4$
$3^2=3x3=9$,   $1^2=1x1=1$
Now, total is 50.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli